విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 09 నవంబరు 2024 8 పేజీలు

ఉపాధ్యాయ ఎన్నికలకు సహకరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 19న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 21న నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. డిశంబరు 5న పోలింగ్, పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. డిశంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఈనెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 23వ డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో పేరు లేని వారు ఈనెల 23 నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవచ్చని వారి పేర్లు డిసెంబర్ 30వ తేదీన ప్రచురించే ఫైనల్ పబ్లికేషన్‌లో ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్‌కు చెక్

- అనర్హత వేటుకు రంగం సిద్ధం
- 11న అత్యవసర సమావేశం
- ఏలూరులో స్థాయి సంఘం సమావేశాన్ని బహిష్కరించిన వైసీపీ జెడ్పీటీసీలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీకి వైసీపీ జెడ్పీటీసీలు చెక్ పెట్టారు. ఈ మేరకు 1994 పార్టీ ఫిరాయింపుల చట్టం కింద పద్మశ్రీపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ తెరపైకి తీసుకువచ్చారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన స్థాయి సంఘాల సమావేశాన్ని జడ్పిటిసిలందరూ బహిష్కరించారు. ఈ నెల 11వ తేదీన అత్యవసర జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ▶మిగతా 2లో..

లింగ నిర్ధారణపై కఠిన చర్యలు

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: జిల్లాలో మాతృ, శిశు మరణాలు సంభవించకుండా ప్రతిదశలోను వైద్య ఆరోగ్య ,మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం - 1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహాకమిటీ, జిల్లా ఎండిఎస్ఆర్, సిడిఎస్ఆర్ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మాతా శిశు మరణాలను గణనీయంగా నియంత్రించేందుకు అవలంబించా ల్సిన వ్యూహాలపై అనుభవజ్ఞులైన వైద్యులతో సంబంధిత వైద్యులకు ఓరియంటేషన్ నిర్వహించాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు.గత మూడేళ్లలో సంభవించిన మాతా శిశు మరణాల సంబంధించి కేస్ స్టడీ, ఏరకమైన వైద్యం అందిస్తే ▶మిగతా 2లో..

నూజివీడు-ఏలూరు రోడ్డు వేయండి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు
- సింహాద్రిపురం వద్ద రోడ్డు దిగ్బంధం - రాస్తారోకో

విశాలాంధ్ర- ముసునూరు: ప్రజలు నూజివీడు నుండి ముసునూరు మీదుగా ఏలూరు వెళ్లే ప్రధాన రహదారి డబల్ రోడ్డు గా అభివృద్ధి చేసేందుకు మంజూరై నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకటరామారావు విమర్శించారు. కొత్తగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అర్ధ సంవత్సరం కావస్తున్నప్పటికీ ఈ రోడ్డు నిర్మాణం ఇంతవరకు చేపట్టకపోవడంతో ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ సీపీఐ నూజివీడు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సింహాద్రిపురం గ్రామం వద్ద రోడ్డును దిగ్బంధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోలో సీపీఐ నాయకులు కార్యకర్తలతో పాటు గ్రామస్తులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ▶మిగతా 2లో..

దాట్ల పద్మనాభరాజు సేవలు చిరస్మరణీయం

సీపీఐ, ఏఐటీయూసీ

విశాలాంధ్ర-ఏలూరు: శాంతి - స్నేహ సంఘాల నాయకులు దాట్ల పద్మనాభరాజు సేవలు చిరస్మరణీయమని సిపిఐ, ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. శాంతి - స్నేహ సంఘాల జిల్లా నాయకులు దాట్ల పద్మనాభరాజు 26వ వర్ధంతి సభ శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్ది భవన్‌లో జరిగింది. తొలుత పద్మనాభరాజు చిత్రపటానికి ట్రస్ట్ కార్యదర్శి కడుపు కన్నయ్య పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ పద్మనాభ రాజు అఖిలభారత శాంతి సంఘీభావ సంస్థ,ఇండో- సోవియట్ యూనియన్ కల్చరల్ సొసైటీ సంఘాలకు జిల్లా నాయకులుగా పనిచేసి జిల్లాలో శాంతి - స్నేహ సంఘాలను బలోపేతం చేశారని పేర్కొన్నారు. 1980వ దశకంలో అమెరికా రష్యాల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధానికి వ్యతిరేకంగా పద్మనాభ రాజు ఆయన సహచరులు డాక్టర్ వేగుంట పరాత్పరరావు, ప్రముఖ న్యాయవాదులు పీహెచ్‌వి సోమ యాజులు, జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగులను సమీకరించి వద్దు వద్దు యుద్ధం.... కావాలి ప్రపంచ శాంతి అంటూ ప్రపంచ శాంతి కోసం సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి ప్రపంచ శాంతి కోసం అలుపెరుగని కృషి చేశారని పేర్కొ న్నారు. పద్మనాభ రాజు ట్రస్ట్ కార్యదర్శి కడుపు కన్నయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బి విఎస్ రావు, మాట్లాడుతూ శాంతినగర్ రేట్‌పెయర్స్ అసోసియేషన్ అధ్యక్షు లుగా శాంతినగర్ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని,దాన్ని రోల్ మోడల్ గా తీసుకుని ఏలూరు పట్టణ రేట్ పెయర్స్ అసోసియేషన్ అసోసియేషన్, ఏలూరు పట్టణ వినియోగదారుల సంఘంను నిర్మాణం చేసి ఏలూరు పట్టణ అభివృద్ధికి, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పద్మనాభరాజు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా గాయకులు తమ్మ విశ్వేశ్వరరావు అభ్యుదయ గీతాలను ఆలపించారు.ఈ సభలో పాల రామకృష్ణ, విక్టర్, దుగ్గిపోగు రాజులాల్, పోతురాజు, రంగారావు, సి ఆర్ ఆర్ కాలేజ్ వాకర్స్ పలువురు పాల్గొన్నారు.

చింతలపూడి లిఫ్టు ఇరిగేషన్‌పై సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద కోర్టు కేసులు, ఇతర అంశాలపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరు ఛాంబర్‌లో ఇరిగేషన్, చింతలపూడి ఎల్ఐ, పిఐపి, రెవెన్యూ అధికారులతో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ సంబంధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు జారీ చేస్తూ, చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద ఉన్న భూములకు సాగునీరు అందించడంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర భూముల భూసేకరణ చేసినట్లు తెలిపారు. వాటికి సంబంధించి యధార్థ స్థితి గతుల పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు కోర్టు ఆదేశాలను అనుసరించి తగిన విధంగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్, చింతలపూడి ఎత్తిపోతల పథకం ఇన్చార్జి ఆర్. శ్రీరామకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, (పిఐపి) ఆర్‌వి రమణ నాయక్, కలక్టరేట్ ఏవో ఎండి ఆలీ, గోపాలపురం, తాళ్లపూడి తహసీల్దార్లు సిహెచ్. విద్యాపతి, బి. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

భవనిర్మాణ కార్మికుల సమస్యలపై

11న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: భవన నిర్మాణ కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని ఏఐటీయుసి తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం తాడేపల్లి గూడెంలో భవనిర్మాణ కార్మిక సంఘం భవనంలో భవన నిర్మాణ కార్మికులు సమావేశం సంఘం అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఏరియా ఏఐటీయుసి కార్యదర్శి మందలపర్తి హరీష్, భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవన నిర్మాణ, వెల్ఫేర్ బోర్డుని పని చేయించడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. నిర్మాణరంగం కార్మికులు కనీసం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన ఐదు నెలలు కావస్తున్న భవనిర్మాణ కార్మికులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. నిర్మాణాలపై వసూలు చేసిన సెస్సును భవనిర్మాణ కార్మిక ఖర్చు చేయలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఏఐటీయుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు భవనిర్మాణ కార్మిక సమస్యల పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డ్ ను పనిచేయించాలని ఈ నెల 11న భీమవరంలో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో ఏఐటీయూసీ సంయుక్త కార్యదర్శి కె. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం భవనిర్మాణ కార్మికులను దృష్టిలో పెట్టుకొని క్షేత్రస్థాయిలో ఇసుక సప్లై శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన కోరారు. కోశాధికారి కోడె సాయి బాలాజీ, అత్తిలి రెడ్డమ్మ. పంతం రామకృష్ణ బాలాజీ శెట్టిసింహాచలం, ఉప్పులూరు మధు, తాళ్లపాలెం రమణ, భవనిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోకి పంపే బాధ్యతను ప్రజా ప్రతి నిధులు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రామారావు కోరారు. సర్వసభ్య సమా వేశం మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరు వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఆ శాఖల పనితీరును వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ విద్యా విధానంపై విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ఈ పాఠశాలల్లో విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. అర్హతగల ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను బట్టి రైతులు వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని కోరారు.తహసిల్దార్ నజీమ్ మాట్లాడుతూ భూ వివాదాలు పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరిం చారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆ శాఖల పరిధిలో చేస్తున్న పనులను వివరించారు. సమావేశంలో ఎంపీడీవో వాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మట్టా. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌక డిపోపై దాడి : కేసు నమోదు

అక్రమంగా కేసు నమోదు చేశారని ఆరోపణ

విశాలాంధ్ర-లింగపాలెం: మఠంగూడెంలో రేషన్ షాపు పై విజిలెన్స్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో342 కిలోల బియ్యం,10కిలోల కందిపప్పు,3ప్యాకెట్ల పంచదారలో వ్యత్యాసం ఉండటంతో 6ఎకేసు నమోదు చేశారు. ఈ దాడికి సంబంధించి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాయంకుల చక్రధరరావు విలేకరుల సమావేశంలో అభ్యంతరం వ్యక్తంచేశారు. తనిఖీలు సక్రమంగా జరగలేదని డీలర్‌పై అక్రమంగా కేసు నమోదు చేశారని విమర్శించారు. దీనిపై తిరిగి తనిఖీలు చేయాలని కోరారు. దీనికి సంబంధించి కలెక్టర్ వెట్రి సెల్వికి వినతి పత్రం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సక్రమంగా దీనిపై తిరిగి దర్యాప్తు చేయించాలని కలెక్టర్ ను కోరుతున్నట్లు ఈయన తెలిపారు.

రోడ్డు వేయండి

(1వ పేజీ తరువాయి)

పాల్గొన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం రోడ్డు మంజూరైన సమయంలో అధికార ప్రముఖులే గుత్తేదారులుగా మారి రోడ్డుకి ఇరువైపులా ఉన్న పెద్దపెద్ద చెట్లని సైతం కొట్టేసి అమ్మి సొమ్ము చేసుకొన్నారని, కరోనా సాకుగా చూపి రోడ్డు వేయకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించినప్పటికీ సదరు కాంట్రాక్టర్ పై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా సాచివేత ధోరణితో వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని చలసాని విమర్శించారు. ప్రస్తుతం ఈ రహదారిలో అనేక చోట్ల పెద్ద పెద్ద గోతులుగా ఏర్పడి తరచూ ప్రయాణికులు గోతుల్లో పడి కాళ్లు చేతులు విరిగి గాయాల పాలై ఆసుపత్రిలో చేరడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు ప్రభు త్వం, ఇటు ఆర్అండ్‌బి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఈ మార్గం ఎప్పుడూ రద్దీగా ఉంటుందని, జంగారెడ్డిగూడెం, చింతలపూడి వంటి సుదూర ప్రాంతాల నుంచి రైతులు పండించిన మామిడికాయలు, కూరగాయ తదితర ఉత్పత్తులు రాజధాని అమరావతికి అనేక వాహనాలలో తీసుకు వెళుతుంటారన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరుకు వేలాదిమంది ఈ రహదారి మీదుగా ప్రయాణిస్తూ ఉంటారని, అయినప్పటికీ ప్రభుత్వం ఈ రోడ్డు పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ఉండటంతో సీపీఐ నూజివీడు నియోజకవర్గ సమితి సింహాద్రిపురం వద్ద రాస్తా రోకో చేయాలని నిర్ణయించిందన్నారు. తక్షణం ఈ రోడ్డు పనులు 15 రోజుల్లో ప్రారంభించకపోతే ఈ రహదారిపై ఉన్న అన్ని గ్రామాలలో 24 గంటల పాటు రాస్తారోకో నిర్వహిస్తామని చలసాని హెచ్చరించారు. సీపీఐ సీనియర్ నాయకులు, కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, నూజివీడును ఏలూరు జిల్లాలో కలిపిన తర్వాత కూడా ఈ రోడ్డు పట్ల శ్రద్ధ వహించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఐ, రైతు సంఘం జిల్లా నాయకులు నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పరిస్థితి ఇలా ఉంటే మిగతా రోడ్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తూ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మడుపల్లి నాగేంద్రరావు, చెంగల వెంకటేశ్వరరావు,కూచిపూడి నాగేశ్వరరావు, మందలపు రమేష్,పామర్తి మధు, బొప్పూడి రాంబాబు, బొద్దు కోళ్ల దాసు,మద్దాల జ్యోతి,కొల్లి శ్రీను,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కఠినచర్యలు

(1వ పేజీ తరువాయి)

మరణాలను తగ్గించకలిగే అంశాలను విశ్లేషించా లన్నారు. తల్లివయస్సు తక్కువ, ఇతర కారణాలతో ఆకస్మిక గర్భస్రావాలకు అవకాశం ఉన్న ప్రమాదకారకాలను గుర్తించి అందుకు అవసరమైన నియంత్రణ చర్యలు తీసుకోవా లన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, రెవిన్యూ, పోలీస్, అధికారులు సమన్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసి పీఎన్ డిటి) చట్టం పటిష్ట అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ స్థాయితోపాటు మండల స్థాయిలో వేసిన కమిటీలు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధచట్టం అమలుపై సమావేశాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా మెడికల్ షాపుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాలు ప్రకారం మందుల విక్రయం నిర్వహణ చేపడుతున్నదీ లేనిదీ డ్రగ్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. బాలిక సంరక్షణకు గ్రామస్థాయిలో ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీల సిబ్బంధిని బాగస్వామ్యం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. శర్మిష్ట, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, డిఇఓ వెంకటలక్ష్మీ, డిసిపివో డా. సూర్యచక్రవేణి, జిజిహెచ్ ఆర్ఎంఓ సిహెచ్ శ్రీనివాసరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, పలువురు వైద్యులు, ఎన్ జివోలు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు చెక్

(1వ పేజీ తరువాయి)

ఏర్పాటు చేయించి అందుకు తగ్గట్టు సన్నాహక ప్రయత్నాలు ఆరంభించారు. ఈ మేరకు శుక్రవారం ఏలూరులోని వైసీపీ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్, వైసిపి మాజీ ఎమ్మెల్యేలు దూలం నాగేశ్వరరావు, పుప్పాల వాసు బాబు, కొటారు అబ్బాయి చౌదరి, తలారి వెంకట్రావు, తెల్లం బాలరాజు జెడ్పీటీసీలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 38 మంది జడ్పీటీసీలు హాజరవ్వగా చైర్మన్ ఘంటా పద్మశ్రీపై చర్యలు తీసుకునే విధంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 48 జడ్పీటీసీలు స్థానాలు ఉండగా గత వైసిపి ప్రభుత్వం 46 వైసీపీ, ఒకరు టీడీపీ, ఒకరు జనసేన పార్టీ తరపున పోటీ చేసి జడ్పీటీసీలు గెలుపొం దారు. 2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో అనేక మంది వైసీపీ నేతలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో భాగంగానే వైసిపి మ్యాండేట్ పై జడ్పిటిసిగా గెలుపొంది జిల్లా పరిషత్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఘంటా పద్మశ్రీ సైతం ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మెజార్టీ సభ్యులుగా కొనసాగు తున్న వైసిపి జడ్పిటిసిలు ఎవ్వరూ కూడా తెలుగుదేశం పార్టీలోకి చేరకపోవడంతో ఘంటా పద్మశ్రీ ఒంటరి ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఈ తరుణంలో పద్మశ్రీపై పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు వేయాలనే

డిమాండ్ తో వైసిపి అధిష్టానం నిర్ణయం మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన మెజార్టీ జెడ్పిటిసి సభ్యులందరూ అత్యవసర జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈఓ సుబ్బారావుకు వినతి అందజేశారు. అప్పటినుండి కాలం వెళ్లదీసుకుంటూ వస్తున్న జడ్పీ సీఈవో ఈ నెల 11వ తేదీన అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటుకు సిద్ధం చేశారు. సర్వసభ్య సమావేశం జరగకుండానే స్థాయి సంఘాల సమావేశాన్ని ఈ నెల 8వ తేదీన నిర్వహించడానికి జడ్పిటిసి సభ్యులకు ఎజెండా పంపించడంతో శుక్రవారం వైసిపి జడ్పిటిసి సభ్యులంతా స్థాయి సంఘాల సమావేశాన్ని బాయ్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయబాబు, పలువురు జడ్పీటీసీలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైసీపీ మ్యాండేట్ పై గెలుపొందిన జడ్పిటిసిలు ఎవరూ టిడిపిలో చేరలేదని, పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ టిడిపిలో చేరడాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కలిదిండి: అనారోగ్యంతో మృతి చెందిన పాత్రికేయునికి ఏపీయూడబ్ల్యూజే, టిడిపి నాయకులు అందించిన ఆర్థిక సహాయం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పాత్రికే యుడి కుటుంబానికి అందజేశారు. శు క్రవారం కలిదిండి మండలం ఇందిరా కాలనీకి చెందిన పాత్రికేయుడు పి.ఫణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి భార్య కావేరి, ఇద్దరు కుమార్తెలున్నారు. ఏపీయూడబ్ల్యూజే కలిదిండి మండల శాఖ తరపున రూ. 10 వేలు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు రూ.5 వేలు, మార్కెట్ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి (నాని) రూ.5 వేలు మొత్తం రూ. 20 వేలు ఫణి సతీమణి కావేరి కి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి ఏవీ శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యుడు, కలిదిండి మండలం అధ్యక్షుడు అంకెం. రామారావు(రాము) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురు పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీఏల ఆందోళన

విశాలాంధ్ర-లింగపాలెం: వెలుగు సిఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ లింగ పాలెం మండలంలో పనిచేస్తున్న వెలుగు సీఏలు అందరూ కలిసి మండల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. వీరి ఆందోళనలో సిఐటియు నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. వెలుగులో పనిచేస్తున్న సిఏల కాల పరిమితి విధానాన్ని రద్దు చేయాలని, సీఏలకు రూ. 8 వేల నుంచి రూ.10 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమానికి మేరీ, మరియమ్మ, శ్రావణి తదితరులు నాయకత్వం వహించారు. అధికారులకు వినతిపత్రం అందించారు.

డీఎస్సీ శిక్షకు స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జరగ బోవు ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు ఈ నెల 10న జరుగు స్క్రీనింగ్ టెస్ట్‌ను ఎమ్మెల్సీ ఎలక్షన్స్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్" అమలులో ఉన్నందున ప్రస్తుతానికి వాయిదా వేశారు. తదుపరి డీఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్ జరుగు తేదీని తరువాత తెలియజేస్తామని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి వి.జయ ప్రకాష్ తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అందరూ పైన తెలిపిన విషయాన్ని గమనించగలరని కోరారు.

బ్యాంకు ఖాతా ఆధార్‌తో అనుసంధానం చేయించాలి

విశాలాంధ్ర -ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరటానికి వారి బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో లింకు ఎన్‌పిసిఐ మ్యాపింగ్ అయ్యి వుండాలని పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీకర్ బాబు శు క్రవారం తెలిపారు.

దీని నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్, జిఎస్‌డబ్ల్యూఎస్ (సచివాలయ సిబ్బంది) వారికి తగు సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. బ్యాంకు ఖాతాలు లేని వారు కేవలం రూ.200 తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఐపిపిబి అక్కౌంట్ ఖాతా ఓపెన్ చేసుకొని ఆ ఖాతాకు ఆధార్‌ను అనుసంధానం చేసుకొనే ప్రక్రియ ప్రతీ పోస్ట్ ఆఫీసులో ఉందని, దీనికి ప్రజలు సమీపంలోని పోస్ట్ ఆఫీసు ను సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు కె.రాజేష్,సీనియర్ బ్రాంచి మేనేజరు,ఇండియన్ పోస్టు పేమెంట్స్ బ్యాంక్, ఏలూరు బ్రాంచి సెల్ నెం: 7893436211 వారిని సంప్రదించాలని కోరారు.

రేపు ఆయాల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: ఈనెల 10వ తేదీన సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్లో జరిగే ప్రభుత్వ పాఠశాలల, స్వీపర్స్, ఆయాల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర 2వ మహాసభను జయ ప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కే .బుచ్చిబాబు, చాట్ల పుల్లారావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలల ఆయాలకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, 108 జీవో ప్రకారం వీరికి కనీస వేతనం రూ.11,500 ఇవ్వాలని, నెలలో ఒకరోజు సెలవు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. 2018, 2019కి సంబంధించిన పాత బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని తదితర సమస్యలపై ఈ నెల 10న ఏలూరులోని స్ఫూర్తి భవన్లో జరుగు స్కూల్ స్వీపర్స్, ఆయాల సంఘం రాష్ట్ర రెండవ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించనున్నట్టు తెలిపారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన చింతమనేని

విశాలాంధ్ర-పెదపాడు: మండల పరిధిలోని వసంతవాడ, తోటగూడెం, రామచంద్ర పురం, అందేఖాన్ చెరువు సహా కొత్తూరు గ్రామాల్లో శు క్రవారం స్థానిక కూటమి నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు.కార్తీక మాసం పురస్కరించుకొని స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న రోడ్ల విస్తరణ సహా పలు అభివృద్ధి పనులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. పల్లె పండుగ సహా ఇతర కార్యక్రమాలు ద్వారా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ ఎలాంటి నాణ్యత లోపం లేకుండా పనులు జరిగేలా చూడాలని స్థానిక కూటమి నాయకులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.

ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలు రాష్ట్రపతి సుమోటోగా తీసుకోవాలి

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్రపతి సుమోటోగా స్వీకరించి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గోళ్ళ పవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన కోరారు. కూటమి పాలనలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని ప్రకటించిన విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని పాలక పక్ష మంత్రి పేర్కొనటం బాధాకరమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తమ పార్టీ ధ్యేయం గా పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలను రాష్ట్రపతి సుమోటో గా తీసుకుని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు అడుగులు వేస్తే తాము స్వాగతిస్తామన్నారు.

పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఉభయగోదావరి జిల్లాలలో అర్హులైన పట్టభద్రులు అందరూ విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి కోరారు. శుక్రవారం కొయ్యలగూడెంలోని పలు పాఠశాలల్లో, కళాశాలల్లో, ఎమ్మెల్సీ ఓటు పట్ల అవగాహన కల్పించడంతోపాటు గ్రామం లోని పట్టభద్రుల గృహ సముదాయాలకు స్వయంగా వెళ్లి పట్టభద్రులు అందరూ విధిగా ఫారం 18 పూర్తి చేసి అందుకు సంబంధించిన విద్యార్హతలు పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రొవిజనల్ లేదా ఓడి సర్టిఫికెట్లను జతపరిచి అర్హత కలిగిన గెజిటెడ్ ఆఫీసర్ చేత ఎటెస్టు చేయించి సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలని కోరారు. ఆమెవెంట టీడీపీ మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఉద్యోగుల సస్పెన్షన్, బదిలీలు

విశాలాంధ్ర -భీమవరం: పలు ఆరోపణలు కారణంగా కలెక్టరేట్ రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులను సస్పెన్షన్, ఇద్దరు ఉద్యోగులను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తర్వులను జారీ చేశారు. రెవిన్యూ విభాగంలోని కొంతమంది ఉద్యోగులపై వివిధ రకాల ఆరోపణలు వెల్లువెత్తడంతో వాస్తవాలను పరిశీలించేందుకు కలెక్టరేట్లోని పలు సెక్షన్లను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగ్గా నిర్వ హించకపోవడం, ఫైల్స్ నిర్ణీత గడువులో క్లియర్ చేయకపోవడం, సక్రమంగా విధులు నిర్వహించకపోవడం, గ్రీవెన్స్ పట్ల నిర్లక్ష్యం వహించడం, తదితర కారణాలను గుర్తించి పూర్తి విచారణకు తొలి చర్యలుగా మెజిస్టీరియల్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె షకీల్, కోఆర్డినేషన్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ కె.జీవన్ కుమార్, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ కుమారి యు. దివ్య స్మైలీ లను సస్పెండ్ చేయడంతో పాటు, కోఆర్డినేషన్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ ఐవిబిపి తేజ ను ఆచంట తహసీల్దార్ కార్యాలయానికి, మెజిస్టీరియల్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ యు.వెంకట్ కుమార్ను పెనుగొండ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ గురువారం రాత్రి పొద్దు పోయాక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా ప్రయోజనా లను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని, సకాలంలో ఫైల్స్ క్లియర్ చేయడంతో పాటు, ప్రజల ఆర్థిక ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

అవినీతిని పారద్రోలాలి

విశాలాంధ్ర -భీమవరం: అవినీతి రహిత సమాజం చూడాలంటే ప్రజలందరిలోనూ నీతి విలువ పెంపొందించుకోవాలని, అవినీతిని ప్రతిఘటించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమవరం బ్రాంచి చీఫ్ మేనేజర్ నిర్మల జ్యోతి అన్నారు. ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమవరం శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శు క్రవారం నిర్వహించారు. నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు న్యాయం చేయాలంటే యువత నడుం బిగించాలని అన్నారు. ఇటీవల కాలంలో అరాచకాలు, అత్యాచారాలు, దోపిడీలు అనేక జరుగుతున్నాయని, నైతిక విలువలు దిగజారి పోతున్నాయని అన్నారు. అవి నీతిని అరికట్ట డంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం విద్యార్థు లకు అవినీతి రహిత సమాజానికి యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్ర మంలో చెరుకువాడ రంగసాయి, కృష్ణ చైతన్య, బ్యాంక్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రీ సర్వేలో హెచ్చుతగ్గులుంటే దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రీ సర్వేలో భూమి విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, జాయింట్ ఫీల్డ్ సమస్యల పరిష్కారానికి, గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ చల్లన్న దొర పేర్కొన్నారు. మండలంలోని రాజవరం గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్నతుక్కయ్య అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో తహసీల్దార్ చల్లన్న దొర మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వేలో తమ భూముల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు ఉన్నా, గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మణిదివ్య, వీఆర్వో సాత్విక, సర్వేయరు విజయ భార్గవి, గ్రామపంచాయతీ కార్యదర్శి పి. రామచంద్రరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోతకు గురైన రహదారి

విశాలాంధ్ర-పెనుమంట్ర: నెగ్గిపూడి పంచాయతీ పరిధిలోని వ్యవసాయ పరిశోధన కేంద్రానికి వెళ్లే మార్గంలో సిసి రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీని చెంతనే ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. స్థానికులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డును ఆనుకుని పంట కాలువ ఉంది. కాలువ, రహదారి మధ్య మార్జిన్ లేకపోవడంతో నీటి ప్రవాహ దాటికి రోడ్డు క్రింద మట్టి కొట్టుకుపోయి కాళీ ఏర్పడింది. ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతామని కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు.

ఆయాల రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర- ముసునూరు: ఈనెల 10న ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాల రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం గుడిపాడులో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాల నాలుగు నెలల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని, నాలుగు నెలల జీతాలు పెండింగ్లో ఉండటంవల్ల ఆయాలకు పూట గడవని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం సమాన పనికి సమాన వేతనం క్రింద రూ.26వేలు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, రైతు సంఘం నాయకులు కూనిపూడి నాగేశ్వరరావు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఎమ్మెల్యేలను అవమానించే వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: జనసేన ఎంఎల్ఏలను అవమాన పరిచేవారిపై చర్యలు తీసుకోవాలి మండల కన్వీనర్ అడపా నాగరాజు డిమాండ్ చేశారు. జనసేన శాసనసభ్యుల పై సోషల్ మీడియాలో జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ, జనసేన పార్టీ శాసనసభ్యుల ప్రతిష్ట దిగజారేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అడపా నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం.జయబాబుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నవీన్, ఆళ్ల బాలాజీ, రాఘవరాజు సురేష్, తోట సాయి, తోట రామకృష్ణ, సింగంశెట్టి పండు, దించినాడ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర -నూజివీడు: నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరిపిన దాడులలో నూజివీడు పట్టణం లోని అజర్యయ్య పేట కు చెందిన కాళహస్తి సుధను అరెస్ట్ చేసి 5లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి ముద్దాయిని కోర్టు కు తరలించినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించినా, నాటు సారా తయారుచేసినా, అమ్మినా నేరమని, నాటు సారా తయారీకి ఉపయో గించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన కేసులను నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య హెచ్చరించారు.

యల్లాప్రగడకు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచ ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త భీమవరం వాసి డాక్టర్ యల్లాప్రగాడ సుబ్బారావుకు భారత రత్న ఇవ్వాలని, మంగళగిరిలో నిర్మిస్తున్న ఎయిమ్స్కు ఆయన పేరు పెట్టాలని యల్లాప్రగడ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శు క్రవారం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ భీమవరం, ఉండి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, కనుమూరి రఘురామ కృష్ణంరాజులకు ఫ్యాక్స్ ద్వారా వినతి పత్రాన్ని అందిస్తున్నామని అన్నారు. ఇటీవలే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యల్లాప్రగడ సుబ్బారావు పేరును ఏలూరు వైద్య కళాశాల పేరు పెట్టాలని ప్రతిపాదించారని, తమ విన్నపాన్ని కూడా స్వీకరించి ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరుతున్నామని కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, నందమూరి రాజేష్, పులపర్తి శ్రీను అన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వ విఫలం

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : నిత్యావసరాల ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి గొలిమే బాలయేసు అన్నారు. ద్వారకా తిరుమల మండలం మద్దులగూడెం గ్రామశాఖ మొదటి మహాసభ శుక్రవారం ముంగ మూరి జ్ఞానేస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గ్రామంలోని రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, దళారీ వ్యవస్థను అరికట్టాలని మహాసభ తీర్మానించింది. మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యక్రమాలను వివరిస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటి కార్యదర్శిగా ముంగమూరి జ్ఞానేసు, కమిటి సభ్యులుగా ఐదుగురు వ్యక్తులను ఎంపిక చేవారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు జేవి రమణరాజు, కొత్తూరు రత్తయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లేక భవన నిర్మాణ కార్మికులు విలవిల

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలో, శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక సంఘ భవనంలో శుక్రవారం జరిగింది. పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం భవన కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేస్తామని, అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కొంతకాలంగా ఇసుక సమస్య వల్ల పనులు లేక భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ఈనెల 11వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్టు వివరించారు. భవననిర్మాణ కార్మికు లందరూ ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని కోరారు. శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నర్రెడ్డి సూర్యనారాయణ (పండు), ఉపాధ్యక్షులు యాతం కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిప్పా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పెచ్చెట్టి బాబ్జి, కోశాధికారి మైలవరపు శ్రీరామ్, బాబు (నాని), సహాయ కోశాధికారి అబ్బిరెడ్డి నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

మానుకొండ ప్రశాంత్ కుమార్, S/o మానుకొండ రాజేంద్రబాబు, డోర్ నెం.5-132రు, చినఅమిరం (గ్రా), భీమవరం మండలం, ప.గో.జిల్లా., నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.K3767890ను ది.25.10.2024 వ తేదీన జిరాక్స్ తీయు నిమిత్తం ఒక పాలిథిన్ కవరులో పెట్టుకుని మా ఇంటి వద్ద నుంచి చినఅమిరం సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ పెట్టిన పాలిథిన్ కవరు జారిపడిపోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికినయెడల పైన తెలిపిన చిరునామాకు అందచేయగలరు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: అక్టోబర్ 11వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో వివిధ ఉన్నత పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని గెలుపొందిన 9 మంది బాలికలకు 30 వేల రూపాయలు నగదు, జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్లో కలెక్టర్ చదలవాడ నాగరాణి అందచేశారు. వ్యాసరచన పోటీల్లో భీమవరం పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న చిరంజీవి బి.సుభాషిణి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న యం.మోగావర్షిత ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, భీమవరం డాక్టరు బి.వి.రాజు యంపియల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎ.కరుణ కుమారి తృతీయ బహుమతిగా రూ.2 వేలు గెలుపొందారు. వక్తృత్వ పోటీల్లో పెనుమంట్ర మండలం మామిడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి సిహెచ్ రేణుక ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, భీమవరం పిఎస్ఎమ్ ఎంపీయల్ హైస్కూలు తొమ్మిదో తరగతి విద్యార్థి వై.అనిత ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, భీమవరం పిఎస్ఎమ్ ఎంపీయల్ హైస్కూలు ఎనిమిదవ తరగతి విద్యార్థి యన్.మధు ప్రియ తృతీయ బహుమతిగా రూ 2 వేలు గెలుపొందారు. చిత్రలేఖనంలో తణుకు మండలం పైడిపర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి జి.దివ్య లహరి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ఇరగవరం మండలం కంతేరు జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థి యం. రాజేశ్వరి ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తణుకు మండలం పైడిపర్రు జిల్లా పరిషత్ హైస్కూలు తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి జె.ఉమా నిఖిల తృతీయ బహుమతిగా రూ.2 వేలు గెలుపొందారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ పి.అనంత లక్ష్మి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వి.యస్ ఆర్.కె. కళ్యాణి కుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగి భూమిని స్వాహా చేసిన వ్యక్తిని శిక్షించాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి : పాస్టర్ ముసుగులో ఓ వ్యక్తి కేన్సర్ తో బాధపడుతున్న మహిళకు మాయమాటలు చెప్పి ఆమె భూమిని తన పేర వ్రాయించుకుని మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని ఏలూరు జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జాషువా దానియేల్ ఆధ్వర్యంలో ముదినేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలితో ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదినేపల్లి మండలం ప్రొద్దువాక గ్రామానికి చెందిన పెద్దింటి రామ తులసి కేన్సర్ వ్యాధితో బాధపడుతుండగా కలిదిండి మండలం పోతుమర్రు కు చెందిన పుట్టి రాంబాబు ప్రాణ భయంతో ఉన్న ఈమెను మోసగించి పొలాన్ని తన పేరున వ్రాయించుకున్నాడని తన భూమిని తనకు ఇమ్మన్నా ఇవ్వడం లేదని ఈ మేరకు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని జెఏసి సిఐ రవికుమార్‌కు విన్నవించి బాధితురాలి నుండి ఫిర్యాదును తీసుకున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని జెఏసి కోరింది.

బెల్టు షాపు నిర్వాహకుడి అరెస్ట్

విశాలాంధ్ర - పెనుమంట్ర: పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న గుబ్బల వెంకట సత్యనారాయణ ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నామని తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. కొత్త మద్యం పాలసీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం ఎనిమిది బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 139 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లాలో విలీనం చేయాలి

- అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి
- ప్రజాభిప్రాయాన్ని సీఎం చంద్రబాబుకు వినతి

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో ఉన్న ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లాలో విలీనం చేయాలని డాక్టర్ మనోజ్ కుమార్ కుమార్తె అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి మండలంలోని ప్రజాభిప్రా యాన్ని సీఎం చంద్రబాబునాయుడుకు వినతిపత్రాన్ని అందజేయ నున్నట్లు పేర్కొన్నారు. గతంలో కృష్ణాజిల్లాలో ఉన్న ముదినేపల్లి మండలాన్ని ఏలూరుజిల్లాలో కలపడం వల్ల ఇక్కడ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లాలో శివారు ప్రాంతంలో ఉన్న ముదినేపల్లి మండలం పోలరాజ్, క్యాంబెల్, బిఎండి ప్రధాన కాలువల ద్వారా ముదినేపల్లికి సాగు, త్రాగునీరు అందించేవారు. ఇప్పుడు ఏలూరులో కలపడంతో సాగు, త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ముదినేపల్లి నుండి ఏలూరుకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం ఏలూరు వెళ్లడం మండల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి గతంలో మాదిరిగా ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లాలో యథాస్థితిలో కొనసాగించాలని పేర్కొన్నారు.

దీపం-2 పథకంపై సమీక్ష

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా (దీపం-2) పథకంపై జిల్లాలోని గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీ యాజమాన్యాలు, పౌర సరఫరా అధికారులతో శుక్రవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 6,31,044 మంది బియ్యం కార్డుదారులలో గాను ఉచిత గ్యాస్ సిలిండర్ పొందుటకు అర్హులుగా ఎంపిక చేసినట్టు తెలిపారు. ప్రతీ బియ్యం కార్డుదారులకు ఆధార్, గ్యాస్ వినియోగదారుని నెంబర్ మరియు బ్యాంక్ ఎకౌంటు వివరాలతో లింక్ చేసుకొనవలసి వుందన్నారు. ఈకెవైసి పూర్తి చేసిన తరువాత మాత్రమే దీపం-2 పథకం లో అర్హులుగా ఎంపికవుతారన్నారు. ఈ పథకం పొందేందుకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 1967 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్రవ్యాప్తంగా 104వాహనాల్లో పనిచేసే డ్రైవర్ల, ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న డిమాండ్లలో భాగంగా లింగపాలెం మండ లంలో పనిచేస్తున్న సిబ్బంది తహసిల్దార్ నజీమ్‌కు వినతిపత్రం ఇచ్చారు. 104 సర్వీసులను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని, ప్రతినెల సక్రమంగా జీతాలను ఇవ్వాలని వీరు కోరారు. ఈ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు జీవో నెంబర్7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో రవి, వెంకన్న బాబు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పాతపాటి పార్వతి D/o పాతపాటి వెంకట రామ లింగరాజు, డోర్‌నెం. 3-72, కృష్ణ గుడి రోడ్డు, చిననిండ్రకొలను (గ్రా), నిడమర్రు మండలం, ఏలూరు జిల్లా. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. M1136429ను ది.22.08.2024వ తేదిన జిరాక్స్ తీయు నిమిత్తం ఒక పాలిథిన్ కవరులో పెట్టుకుని మా ఇంటి వద్దనుండి నిడమర్రు మెయిన్‌రోడ్డు సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది.ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామా కు అందజేయగలరు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, మరియు దీని బ్రాంచ్‌ల్లో ఒకటైన హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	1. శ్రీ వెంకన్న బాబు శీలం.... రుణగ్రహీత, 2. శ్రీ సత్యనారాయణ శీలం....సహ-రుణగ్రహీత 3. శ్రీమతి వెంకట లక్ష్మి శీలం.... సహ-రుణగ్రహీత ఆర్/ఓ. డి.నం: 2-109, మెయిన్‌రోడ్డు, అచ్యుతాపురం రూరల్, పరింపూడి, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534312. లోన్ అక్కౌంట్ నం. : AP/RAJ/THRD/A000000735	11-07-2024 & రూ.7,86,980/- (ఏడు లక్షల ఎనభైఆరు వేల తొమ్మిది వందల ఎనభై రూపాయలు మాత్రమే)	07.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్, కొయ్యలగూడెం మండలం, అచ్యుతాపురం గ్రామ పంచాయతీ, పరింపూడి ఆర్.ఎస్.నం.1010/2 - 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో డోర్ నం.2-109తో ఉన్న ఆర్‌సిసి భవనం మరియు స్థలం. హద్దులు: తూర్పు: విక్రేత స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: విక్రేత మిగిలిన స్థలం, దక్షిణం: మడ్డి గణేష్ కాంపౌండ్ గోడ.		
2	1. శ్రీ వెంకటేశ్వర్లు చంద్రామాంద్ర.... రుణగ్రహీత, 2. శ్రీమతి వెంకటలక్ష్మి చంద్రమాంద్ర ....సహ-రుణగ్రహీత 3. శ్రీమతి వెంకట లక్ష్మి శీలం.... సహ-రుణగ్రహీత అందరి ఆర్/ఓ. హెచ్.నం. 13-120/ఎ, పాతపేట చర్చ్, దువ్వ, తణుకు మండలం, పశ్చిమగోదావరి, రూరల్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-534156. లోన్ అక్కౌంట్ నం. : AP/RAJ/THRD/A000000766	12-08-2024 & రూ.7,63,255/-(ఏడు లక్షల అరవైమూడు వేల రెండువందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)	07.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : పశ్చిమగోదావరి జిల్లా, సజ్జనాపురం సబ్ రిజిస్ట్రార్, తణుకు మండలం, దువ్వ గ్రామ పంచాయతీ, దువ్వ ఆర్.ఎస్.నం.534/19, 232-22 చదరపు గజాల స్థలం, 123-22 చదరపు గజాల దక్షిణం పక్క స్థలం మరియు ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, డోర్ నం.13-120/ఎ, అసెస్‌మెంట్ నం.2058. హద్దులు: తూర్పు: చంద్రమాంద్ర శ్రీను స్థలం-37-6", దక్షిణం: పంచాయతీ సిమెంటు రోడ్డు మార్జిన్ 29'-2", పడమర: యార్లగడ్డ రవి గోడ 37'-00", ఉత్తరం: సి షరేర్ మహేష్‌బాబు స్థలం 30'-0", విస్తీర్ణం: 123-22 చదరపు గజాలు స్థలం మరియు అందులో ఆర్‌సిసి పైకప్పు ఇల్లు.		

తేదీ : 09.11.2024, ప్రదేశము : పశ్చిమగోదావరి

సం/-అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మొక్కుబడి తీర్చుకున్న ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - రంగంపేట : ఎమ్మెల్యేగా అసెంబ్లీ ఎన్నికల్లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించాలని టీడీపీ నేత చప్పా శ్రీను కుమారుడు అరుణ్ మొక్కుకున్న మొక్కుబడి ఎమ్మెల్యే దంపతులు చెల్లించారు. శుక్రవారం బలభద్రపురం శ్రీ సీతారామాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు మొక్కుబడి చెల్లించి సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఖాళీలు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఏపిపిటిడి(ఆర్టీసి)లో ఉన్న ఖాళీలను బర్తీచేసుకొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇచ్చి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు) రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం అమలాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగిన డా బిఆర్ అంబేద్కర్ కొనసీమజిల్లా ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నిర్మాణ మహాసభ ఇయు జిల్లా అధ్యక్షులు రావుల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇయు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసిలో రాత్రిపగలు 24/7 పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు విలీనం అనంతరం ఇచ్చిన ఇహెచ్‌యస్ ఆర్టీసి ఉద్యోగులకు ప్రయోజన కరంగా లేనందున విలీనంకు ముందున్న పాతపద్దతిలోనే రిఫరల్ ఆసుపత్రుల ద్వారా, రిటైర్డు ఎంప్లాయిస్‌తో సహ అందరికీ పాత పద్దతిలోనే వైద్యసౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నైట్ అవుట్ డైలీ అలవెన్స్ చెల్లింపులు 2022 నుండి నిలుపుదలలి చేసినందున వెంటనే ఈ అలవెన్సులు కలిపేలా ట్రజరీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి జిఓ విడుదలచేయాలని దామోదరరావు డిమాండ్ చేసారు. ఇయు డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎండి ప్రసాద్ మాట్లాడారు.

ఆర్టీసి ఇయు నూతనజిల్లా కార్యవర్గం : ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ కోనసీమ జిల్లా నూతనంగా ఎంపికయిన వారిలో గౌరవ అధ్యక్షుడిగా రావుల సుబ్బారావు (రైవులపాలెం), జిల్లా అధ్యక్షులుగా పి సత్తిబాబు (రామచంద్రపురం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యండి రజాక్, (అమలాపురం) జిల్లా కార్యదర్శిగా మెడిది శ్రీనివాసరావు (అమలాపురం) డిపోతో పాటు 8మంది కార్యకర్తలను ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగు కార్యదర్శి, కోశాధకారి, సహాయ కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జోన్ 2 జోనల్ కార్యదర్శి వై శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు, ఇయు జోనల్ మెంబర్స్ కెవివిఎస్ నారాయణ, డిపో/గ్యారేజ్ అధ్యక్ష,కార్యదర్శులు అధిక సంఖ్యలో ఇయు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులు పత్యేక పూజలు

విశాలాంధ్ర - బిక్కవోలు : కార్తీక మాసం బిక్కవోలు మండలం బలభద్రపురం శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించు కున్నారు. అనంతరం వేపచెట్టు, రావిచెట్టు వద్ద స్వామి వారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.:

ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర- కడియం : మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని, అందుకు ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు. కడియంలో మహిళలు ఉపాధికి కొత్తగా చేపడుతున్న పనులను గురువారం ఆమె పరిశీలించారు. ముందుగా మహిళా సమాఖ్య కార్యాలయంలో పువ్వులతో అగరుబత్తీల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ మహిళలు చేతులతో అగరుబత్తీలు చేస్తున్నారని గుర్తించి, యంత్రాల ద్వారా అగరుబత్తీల తయారీకి ప్రభుత్వం చేయూతనిస్తుందని, ఆ దిశగా నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయాలని మహిళలకు సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద కాయిర్ బోర్డు ఆధ్వర్యంలో మహిళలు పీచుతో తయారు చేసే ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె రమేష్, తహసీల్దార్ పోసి బాబు, చిన్న పరిశ్రమల ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ వీటిని పరిశీలించడానికి స్థానిక నాయకులు ఏర్పాట్లు చేసినప్పటికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో కలెక్టర్ మాత్రమే మహిళలు తయారు చేసే ఈ ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించారు.

నర్సరీ రైతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర, కడియం : సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పొలరాజు ఆధ్వర్యంలో, వ్యవసాయశాఖ మరియు సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడును, గురువారం విజయవాడలోని వారి కార్యాలయంలో కలిసి, కడియం నర్సరీ రైతుల సమస్యలు గురించి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా పాలకవర్గ సభ్యులు మంత్రితో మాట్లాడుతూ నర్సరీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ట్రాలీలు, స్ప్రేయర్లు, షేడ్ నెట్లు, వీడ్ మేట్లు, పాలిహౌస్లు వంటి నర్సరీ ఉపకరణాలను సబ్సిడీలో ఇచ్చేవారని, అవి రైతులకు ఉపయోగకరంగా ఉండేవని, వాటిని మరలా ఆచరణలోకి తీసుకురావాలని, వీటి వలన రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. అలాగే కడియం నర్సరీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సోలార్ మోటార్లను రాయితీలో ఇచ్చి, కడియం నర్సరీ రంగాన్ని సోలార్ హబ్‌గా తీర్చిదిద్దారని, మరలా సోలార్ మోటార్లను సబ్సిడీలో రైతులకు అందివ్వాలని, రైతులకు కరెంటు కష్టాలు తీరుతాయని తెలిపారు. నర్సరీ రైతులను సామాన్య రైతులుగా గుర్తించి బ్యాంకు రుణాల ఛార్జీలను తగ్గించాలని కోరారు. వీటికి మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, నిరంతరం రైతుల మేలు కొరకు కృషి చేస్తామని, నర్సరీ రైతుల సమస్యలను త్వరలోనే ముఖ్య మంత్రితో చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, జంగా సుబ్బారావు, తాడాల నాగేశ్వరావు, గాజుల రత్తయ్య, పిల్లా శ్రీనివాస్, మల్లు శివనారాయణ పాల్గొన్నారు.

రీచ్‌లు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -కొవ్వూరు : డిసిల్టేషన్, ఓపెన్ రీచల వద్ద ఇసుక లావాదేవీల విషయంలో ఎటువంటి ఆటంకం కలిగించినా, డబ్బులు డిమాండ్ చేసిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కొవ్వూరు డివిజన్ పరిధిలోని వాడపల్లి , ఎరినమ్మ ఇసుక రిచ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు రీచ్ పాయింట్ వద్ద ఉన్న బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో ముఖాముఖి సంభాషించడం జరిగింది. ఉచిత ఇసుక పాలసీ విధానంలో మరింత సమర్థవంతంగా పని చెయ్యడం ముఖ్యన్నారు. వినియోగదారులకి ఇసుక లభ్యత అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాగం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇసుక సరఫరా చేసే క్రమంలో ఎటువంటి ఆటంకం కలిగించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈరోజు నుంచి మరో ఎనిమిది రీచ్‌లని అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఇసుక రవాణా కోసం ముందుకు వొచ్చిన ఎల్ వన్ బిడ్స్ వేసిన ఏజెన్సీస్ కార్యకలాపాలు నిర్వహించాలని, ఒకవేళ సకాలంలో పనులు ప్రారంభించక పోతే ఎల్ 2 కు కేటాయించనున్నట్లు తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్ లైన్ ద్వారా ఇసుక ను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ ద్వారా ఇసుక తీసుకుని వెళ్లే వారి విషయములో ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట కొవ్వూరు తహసీల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు సమర్థవంతంగా ఎదుర్కోవాలి : సీఐ

విశాలాంధ్ర - కొత్తపేట : ఎదురయ్యే సమస్యలను విద్యార్థినులు ధైర్యంగా సమర్థవంతంగా ఎదుర్కోవాలని రావులపాలెం సీఐ సిహెచ్ విద్యాసాగర్ విద్యార్థినులకు సూచించారు. కొత్తపేట సిద్ధార్థ జూనియర్ కళాశాల శతాబ్ది డిగ్రీ కళాశాలలో డిఎస్‌పి వై గోవిందరావు ఆదేశాల మేరకు మహిళా సంరక్షణపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలల ప్రిన్సిపాల్ కట్టా నాగమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, కొత్తపేట ఎస్సై జి సురేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు ముందుకు వెళుతున్న నేటి తరుణంలో మహిళలు స్వీయ రక్షణలో కూడా ముందుకు నడవాలని సూచించారు. సయయాన్ని వదిలి ధైర్యంగా రిపోర్ట్ చేయాలన్నారు. 100, 112 ఫోన్ చేసి రిపోర్ట్ చేస్తే వెంటనే చర్యలు చేపడతామని సిఐ విద్యాసాగర్ తెలిపారు. అలాగే ఎస్సై సురేంద్ర మాట్లాడుతూ కొత్తపేటలో మహిళా పోలీసులు ఒక టీంగా ఏర్పడి బాలికలు, యువతులపై జరిగే నేర ప్రవృత్తిని అరికట్టేందుకు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాలల ఏవో రెడ్డి సత్యనారాయణ, సీనియర్ అధ్యాపకులు జి శ్రీను, ఎన్ జయరాజు, డాక్టర్ వివిఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురం సబ్ డివిజన్ ఎస్‌డీపీవో శ్రీహరి రాజు ప్రత్యేక పర్యవేక్షణలో కోలా మణికంత మణిదీప్(29) ఒడిస్సా రాష్ట్రం, మల్కాన్ గిరి జిల్లా, పసుపులంక అటవి ప్రాంతం నుండి హైదరాబాదుకి 21 కేజీలు గంజాయిని తరలిస్తూ తుని నుండి రాజమండ్రి వెళ్ళు రూట్‌లో ఎన్‌హెచ్ 16 రోడ్ పై, ప్రత్తిపాడు మండలం, రాచపల్లి గ్రామ శివారున గంజాయితో ఉండగా ప్రత్తిపాడు పోలీసు వారు అరెస్టు చేసి, రిమాండ్ కి పంపారు. కృషిచేసిన పెద్దాపురం సబ్ డివిజన్ ఎస్‌పిడీ డి శ్రీహరి రాజుని ప్రత్తిపాడు సిఐ బి సూర్యఅప్పారావుని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మి కాంతంని,ప్రత్తిపాడు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించినారు.

ఆర్టిఫిసియల్ ఇంటిలిజెంట్‌పై సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలోని స్థానిక ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో మేనేజ్మెంట్ విభాగంలో మొదటి సంవత్సరం విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సాంకేతిక అంతరాయం, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెంట్ (కృత్రిమ మేధా) యుగంలో మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌లకు కెరీర్ ప్లానింగ్" అనే అంశంపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హైదరాబాద్‌కు చెందిన సినర్జీ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి ప్రొ బి రమేష్ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసి పాల్గొన్నారు. ఈ ఉపన్యాసంలో భాగంగా ప్రముఖ కంపెనీలు అన్నియు కూడా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'ను ఉపయోగించడం ద్వారా వ్యాపార సంస్థలు అన్ని కూడా లాభాలను గణనీయంగా ఆర్జిస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఐ, దాని ప్రభావం నిర్వహణ పాత్రలు, డిజిటల్ ఎరాలో బలమైన పర్సనల్ బ్రాండ్‌ను పెంచడం అలాగే ఏఐ యుగంలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ మరియు ఇంట్రా ప్రెయూర్‌షిప్ వంటి అంశాల పైన అతిథి కూలంకషంగా చర్చించారు.

ఇంటి పన్ను వసూలు ముమ్మరం చేయండి

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక కీలక విషయాలపై ఎంపీడీవో నరేంద్రరెడ్డి, తహసీల్దార్ సీతాపతి రావు చర్చించడం జరిగింది. శుక్రవారం ఇంటి పన్ను వసూలు ముమ్మరం చేయడం, లైవ్‌స్టాక్ లెక్కించడం, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, బిఎల్‌వో డ్యూటీ, మధ్యాహ్న భోజన పథకం వంటి విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్‌డిఎమ్ఎన్ఎస్ రెడ్డి, ఎంఈఓ-2 సత్యనారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారిసాయి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సత్యనారాయణ, డిజిటల్ అసిస్టెంట్స్, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం నియోజవర్గాన్ని సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో శుక్రవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ పాల్గొన్నారు. దీనిలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కోసం అర్జీలు ఎమ్మెల్యేకి అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్‌కు వచ్చే అర్జీలలో న్యాయ బద్ధంగా, చట్టబద్ధంగా, ధర్మబద్ధంగా ఉన్న ప్రతి అర్జీని తమ బృందం పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగాఈ జనవాణి కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: ఆరోగ్యాన్ని కాపాడే పంటలకు రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయాధికారి మాధవ రావు రైతులకు పిలుపునిచ్చారు. దేవరపల్లి పొగాకు బోర్డు కార్యాలయంలో శుక్రవారం పోషక ఆహార భద్రత పథకంలో భాగంగా పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని కార్యక్రమంలో భాగంగా ఆయన రైతు సదస్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా కొవ్వూరు ఏడిఏపి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోషక ఆహార భద్రత పథకం పొగాకు పంటకు మరియు పచ్చదనం పంట మార్పిడి పై దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం ఆవరణలో శుక్రవారం గోపాలపురం నియోజకవర్గంలో మూడు మండలాలకు చెందిన రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడుతూ పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలుగా జొన్న మొక్కజొన్న కోకో పామాయిల్ కూరగాయలు వేరుశనగ పంటలు సాగు చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్త మరియు తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వి నరసింహారావు మాట్లాడుతూ భూ సారం కోసం పచ్చిరొట్ట ఎరువులు పిల్లిమేశ్వర వంటివి పంట పొలాల్లో వేసుకోవాలని ఆయన రైతులు సూచించారు. ఈ సందర్భంగా వివిధ ప్రత్యామ్నాయ పంటలపై బ్రోచర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వాధికారి పి హేమస్మిత ఎస్ జయ రామలక్ష్మి, విజయ్ గోపాలపురం, అధికారి రాజారావు, వ్యవసాయ విస్తరణాధికారులు ఉద్యానవన శాఖ అధికారులు రైతు నాయకులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం

విశాలాంధ్ర - సీతానగరం: నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం చేస్తున్నాం అని తహసిల్దార్ ఏ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు నీటి సంఘాల ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నాం అని అన్నారు. అన్ని గ్రామాలలో నవంబర్ 11 నాటికి ఓటుకు అర్హత పొందిన రైతులకు ఓటర్ల జాబితా సిద్ధం చేసి పంచాయతీలో ఉంచుతామన్నారు. మీకు ఏ విధమైన సందేహాలు ఉన్న మీ గ్రామాల్లో ఉన్న రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చు అని అన్నారు. నీటి సంఘాల ఎన్నికలు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

బాలల కథా రచన పోటీలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : బాల మందిరం, గోదావరి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి బాలల కథ రచన పోటీలు-2025ను డిసెంబర్ 1న నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 నుంచి 5 గంటల వరకు జరిగే ఈ పోటీలకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో బాలోత్సవం అసోసియేట్ అధ్యక్షుడు వివిఎస్ కృష్ణకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.తులసి, బాల మందిరం వ్యవస్థాపకులు అంగర గోపాలకృష్ణ (కృష్ణశ్రీ) తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 4 నుంచి 10వ తరగతి వరకు చదివే వారందరూ ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. ఈనెల 25వరకు 99631 63136, 94922 49377 నెంబర్ల ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లిఖార్జునరావు, నవీనకుమారి, అంజలి, జార్జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వామికి సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జగ్గంపేట : కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సేవకులుగా సేవ చేసే భాగ్యం కలవడం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం నెహ్రూ పాలకమండలి సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి నెహ్రూతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న అయనకు జేఈవో తీర్థప్రసాదాలు శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు అంతా కలిసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ఉచిత భోజనశాలలో అన్న ప్రసాదం స్వీకరించి, భోజనం ఎలా ఉందని భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ తిరుపతి నుండి మీడియా విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ తిరుమలకు వచ్చే భక్తుల సేవకు పునరంకితం అవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, నెహ్రూ కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ రైస్‌లో ఎన్నో పోషకాలు

విశాలాంధ్ర - కొత్తపేట : కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్ దారులకు అందించే ఫోర్టిఫైడ్ రైస్‌లో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం సూచించారు. పాలూరి మాట్లాడుతూ నరేంద్రమోదీ గరీబ కల్యాణ్ యోజన పథకం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి 5 కేజీల ఉచిత బియ్యం ఇస్తుంది. దేశవ్యాప్తంగా బిపిఎల్ కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడం కోసం ప్రతినెల ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారని పాలూరి తెలిపారు. అర్హులందరూ బియ్యం తీసుకొంటున్నా చాలామంది ఒండుకోవడం లేదని, ఈబియ్యం అన్నం మెత్తగా ఉంటుందని, పురుగులుంటాయని అపోహతో ఇష్టపడడం లేదన్నారు. తాజాగా నిపుణులు ఈబియ్యం ప్రయోజనాలు వెల్లడించారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు అందించే ఫోర్టిఫైడ్ రైస్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయని ఇటీవలే ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ తెలిపింది. ఈబియ్యంలో అదనంగా జింక్, విటమిన్, ఏ దయమిన్, రిబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బి6 పోషకాలు కలుపుతారని ఇలా ప్రోసెస్ చేసిన బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడందా్వారా మహిళల్లో రక్తహీనత సమస్య అధికమించ చవచ్చని, చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పోషక విలువలను పెంచేందుకు ఆహారానికి కృత్రిమ విటమిన్లు కలిపి బలవర్ధకం చేయడాన్ని ఫోర్టిఫైడ్ అంటారు. ఈవిదానంలో బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్,ఫోలిక్ యాసిడ్ విటమిన్ బి12 వంటి విటమిన్లు, పోషకాలు కలిపి ఆపిండిని తిరిగి బియ్యం రూపంలో మార్చుతారు. ప్రతి 99కిలోల బియ్యానికి ఒక కిలో పోర్టిఫైడ్ బియ్యం కెర్నెల్స్ మిక్స్ చేస్తారు. బియ్యం కడిగేటప్పుడు బియ్యం తేలతాయి అవి ప్లాస్టిక్ బియ్యం కాదు విటమిన్లు కూడిన బియ్యం అబియ్యం పారేయవద్దని పాలూరి కోరారు.

సీహెచ్‌సిని ఏరియా హాస్పిటల్‌గా మార్చాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏరియా హాస్పిటల్‌గా మార్చు చేయాలని 100 పడకల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పటల్ ఎదుట ధర్నా నిర్వహించి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ 15 ఏళ్ళ క్రితం ఏరియా హాస్పట్లగా 100 పడకల హాస్పటల్గా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతిపాదనతోనే ఆగిపోయిందన్నారు. గతంలో ఉపముఖ్యమంత్రి పనిచేసిన ఇప్పటి ఎంఎల్ఏ రాజప్ప ఏరియా హాస్పటల్‌గా మారుస్తామని భవనం నిర్మించారాని కానీ అస్పటల్ మార్పు రాలేదన్నారు. పెద్దాపురం ప్రతిపదన అనపర్తి నేడు పిఠాపురంకి మారిపోయాయన్నారు. అనపర్తి పిఠాపురం లానే పెద్దాపురం హాస్పిటల్‌ని ఏరియా హాస్పిటల్‌గా మార్చాలని కోరారు. అనంతరం హాస్పటల్ సూపరిండెంట్ సతీష్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నీలపాల సూరిబాబు సిరిపురపు శ్రీనివాస్ కేదారి నాగు, డి సత్యనారాయణ, డి కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహామూర్తి, చింతల సత్యనారాయణ, వడ్డీ సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, సిరిపురపు మరిడియ్య, యాసలపు రమేష్, డి సత్యవతి, జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు నిడదవోలు మండలం సమిశ్రగూడెం-2 రైతు సేవ కేంద్రంలో నిర్వహించుచున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు చేసిన రైతులు వివరాలు, ఓపెన్ మార్కెట్ కు వెళ్ళిన ధాన్యం వివరాలు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహించుచున్న రిజిస్టర్స్, రైతుల నుంచి తీసుకువచ్చిన ధాన్యం శాంపిల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న రాముడు మాట్లాడుతూ మధ్యవర్తులకు, ఓపెన్ మార్కెట్ అమ్మిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో బ్లాక్ చేసి, అవి ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల నుంచి నేరుగా మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకుని మద్దతు ధర పొందాలని, తక్కువ ధరకు మధ్యవర్తులకు అమ్ముకుని నష్టపోవద్దని రైతులను కోరారు. ఎంపీడీఓ ఆఫీస్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులతో సమావేశమై ధాన్యం కొనుగోలుపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల తహసిల్దార్ బి.నాగరాజు నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అసిస్టెంట్ ప్లీడర్‌గా విద్యా ప్రసన్న బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్‌గా బూసి విద్యా ప్రసన్నకు అదనపు బాధ్యతలు ఇస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నామాల శ్రీనివాస్ ఉండగా ఆయన పదవీ కాలం ముగిసింది. ఆయన వద్దన నుండి ఇప్పటికే రికార్డులు స్వీకరించామని పేద, సామాన్య ప్రజల పట్ల నిలబడి వారికి న్యాయం జరిగేటట్లు చూస్తానని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించగా పలువురు ఆమెను అభినందించారు.

ముద్దాయి అరెస్టు ..రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజలు ఇల్లు వదలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని కాకినాడ రూరల్ సీఐ డివిఎస్ చైతన్య కృష్ణ ప్రజలకు సూచించారు. శుక్రవారం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం పోలీస్‌స్టేషన్లో సీఐ చైతన్య కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు ఐదు లక్షలు విలువ చేసే 59 గ్రాములు బంగారం, 1189 గ్రాములు వెండిని ముద్దాయి దగ్గర నుంచి రికవరీ చేసామని తెలిపారు. ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్సై కే వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

'ప్రైడ్స్ 2025' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రగతి టెక్నికల్ క్లబ్ మూడు రోజుల జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక సదస్సు 'ప్రైడ్స్ 2025 పోస్టర్‌ను కళాశాల చైర్మన్ డా పి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సాంకేతిక సదస్సును 2025 జనవరి 8, 9 , 10 తేదీలలో నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో సాంకేతిక సరిహద్దులను అన్వేషించడం ప్రైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి నరేష్, ప్రైడ్స్ 2025 కన్వీనర్ డా ఎ రాధాకృష్ణ పాల్గొన్నారు.

'అన్‌లాకింగ్ గ్లోబల్ ఆపర్చునిటీస్ నావిగేటింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్' పై సెమినార్

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య యూనివర్శిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగం, 8 నవంబర్ 2024న "అన్‌లాకింగ్ గ్లోబల్ ఆపర్చునిటీస్ నావిగేటింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్" అనే పేరుతో సెమినార్‌ను నిర్వహించింది. ఈ ఈవెంట్ విద్యార్థులకు విదేశాలలో విద్యను అభ్యసించడంపై సమగ్ర మార్గనిర్దేశం చేయడం, అవసరమైన దశలు , అందుబాటులో ఉన్న అవకాశాలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సెషన్‌లో నిపుణులైన రిసోర్స్ పర్సన్‌లు, ఐఎఫ్‌ఎస్ కన్సల్టెంట్స్ యొక్క సీఈఓ ఎస్ రామరాజు మరియు ఐఎఫ్‌ఎస్ కన్సల్టెంట్స్, కమల్‌కర్ రావు మార్కెటింగ్ మేనేజర్ ఉన్నారు. అంతర్జాతీయ సంస్థలలో ఉన్నత విద్య, బ్యాంకు రుణాలు, ఉన్నత విద్య కోసం వివిధ ప్రభుత్వ పథకాలు గురించి తెలిపారు.

10 నుంచి జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16

విశాలాంధ్ర/ తూర్పుగోదావరి : తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు జీ తెలుగులో ప్రసారం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోందన్నారు. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారన్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోందన్నారు. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచిందన్నారు. శ్రోతల మనసును తాకే సంగీతంతోపాటు చక్కని వినోదం అందించే లక్ష్యంతో వస్తున్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడలన్నారు.

మెరుగైన ర్యాంకుకు నిపుణుల కమిటీ యూనివర్సిటీ సందర్శన

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం వీసీ కాన్ఫరెన్స్ హాలు నందు నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో జెఎన్‌టియుకె మెరుగైన ర్యాంకు సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్ఇ) నియమించిన నిపుణుల కమిటీ యూనివర్శిటీ అధికారులతో సమావేశమైంది. జెఎన్‌టీయూకే ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసి) డైరెక్టర్ ప్రొ ఎంహెచ్‌ఎం కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ కెవి రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ డి కోటేశ్వరరావు, నిపుణుల కమిటీ అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ గుణ శేఖరన్, వెల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ మురుగన్, జెఎన్‌టియుకె యూని వర్శిటీ అధికారులు పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కేవీఎస్‌జీ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పనితీరును మెరుగుపర్చి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మొదటి 10 స్థానాలలో నిలిచేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్ఇ) ప్రతీ విశ్వ విద్యాలయానికి నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీకి అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ గుణశేఖరన్, వెల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ మురుగన్‌లతో కూడిన కమిటీని నియమించిందన్నారు. జెఎన్‌టీయుకె యూనివర్సిటీ ఎన్ఐఆర్ ఎఫ్-2027 ర్యాంకింగ్స్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు యూనివర్సి టీలోని రెగ్యులర్ అధ్యాపకులకు పూర్తిస్థాయి రీసెర్చ్ స్కాలర్స్‌ను కేటాయిస్తా మన్నారు. విదేశీ విద్యార్థుల ప్రవేశాలను మెరుగుపర్చేందుకు మరియు ఎంటెక్, పిహెచ్‌డి వంటి ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తామని, ఫ్యాకల్టీ స్టూడెంట్ రేషియో (ఎఫ్ఎస్ఆర్)ను పెంచేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్ఐఆర్ ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు యూని వర్సిటీ నుంచి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రొ గుణశేఖరన్, ప్రొ మురుగన్‌లు యూనివర్శిటీ డైరెక్టర్‌లు అధికారులతో సమావేశమై ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఆర్&డి డైరెక్టర్ ప్రొ వి రవీంద్ర, డిఏఏ ప్రొ జి యేసురత్నం, అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ ఏఎం ప్రసాద్, లీగల్ & గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ ఎన్ బాలాజీ, ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ ఏ కృష్ణమోహన్, ఐటీ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొ ఏఎస్ఎన్ చక్రవర్తి, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొ పి సుబ్బారావు, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ ఏ స్వర్ణకుమారి, ఇఓడబ్ల్యు&జి డైరెక్టర్ ప్రొ యువి రత్నకుమారి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి) ప్రొ డి హరిత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లంక బ్రిడ్జి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - అమలాపురం : కలెక్టర్ మహేష్ కుమార్ ఉడిమూడిలంక పెదపూడి లంక బ్రిడ్జి ఆకస్మిక తనిఖీ చేశారు. (ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు)నిధుల నుండి రూ. 49.50 కోట్లతో వశిష్ఠ నది వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. బ్రిడ్జి అప్రోచ్‌కు ఎంత మట్టి అవసరం అని ఈఈ రామకృష్ణా రెడ్డిని ప్రశ్నించగా ఇంక 25000 క్యూబిక్ మీటర్‌ల మట్టి అవసరం అని తెలిపారు. డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు ఈ బ్రిడ్జి 10 స్పాన్స్ ఒక్కొక్కటి 34.2 ఎం పొడవున 7.5 ఎం వెడల్పున నిర్మిస్తామని ఇప్పటికి 40% నిర్మాణం పూర్తయ్యిందని 21 కోట్ల బిల్లులు అప్ లోడ్ చేశామని రాంబాబు తెలిపారు, అప్రోచ్‌కు రైతులకు 4.32 ఎకరాలకు 2.50 కోట్లు ఇవ్వాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఎంఆర్ఓ ఎంపిడిఓ, ప్రసాద్ ఎఇ కొండలరావులు కలెక్టర్ తనిఖీలో పాల్గొన్నారు.

ఇసుక అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : రిచ్‌ల వద్ద 50 శాతం చొప్పున ఆన్లైన్ ఆఫ్ లైన్‌లో ఇసుకను వినియోగదారులకి అందుబాటులో ఉంచాలని, సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కోటిలింగాల రీచ్ వద్ద ఇసుక బుకింగ్, సరఫరా విధానం ను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లాలో మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, తదితరులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక రిచ్‌స్థాయిని బట్టి రోజుకు కనీసం వెయ్యి నుంచీ రెండు వేల మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకాలు చేపట్టి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇసుక డీసీల్టేషన్ రిచ్, ఓపెన్‌రిచ్‌ల ద్వారా కనీసం 30 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకి, మైన్స్ అధికారులకి స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. ఇసుక పాయింట్స్ వద్ద క్యూ లైన్స్ పాటించాలని, రిచ్ ఇంచార్జులకి స్పష్టమైన మార్గదర్శకాల ను ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టరు వెంట ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎవరినీ వదిలేది లేదు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : గత ఐదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతలు, అధికారులు,మహిళలు, దళితులను ఏ విధంగా వేధించారో నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలను హింసించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో నన్ను అన్యాయంగా జైలుకు పంపడమే గాక రూ. 50 లక్షల సుపారి ఇచ్చి హతమార్చాలనే ప్రయత్నం జరిగిందని వివరించారు. మాపై అసత్య ఆరోపణలు చేసిన ఎవరని వదిలేది లేదని చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను)సిరసపల్లి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలింపుపై దాడి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : అక్రమ ఇసుక నిలవాలని నివారించేందుకు దాడులు కొనసాగించడం జరుగుతుందని రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కోటి లింగాల రేవు ప్రాంతంలో అనధికార డంప్ ను గుర్తించడం జరిగింది. ఆర్డీవో కృష్ణ నాయక్ , ఏడీ మైన్స్ మరియు త్రి టౌన్ సీఐ లు టౌన్ వారు సాధారణ తనిఖీల్లో సుమారు మధ్యాహ్నం 2.30 గంటలకు కోటి లింగాల పేట సాండ్ పాయింట్ దగ్గరలో ఎటువంటి అనుమతులు లేని సుమారు రెండు లారీల ఇసుక, జెసిబిలను గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో సదరు ఇసుక ను సీజ్ చేయవలసినదిగా రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. సదరు వాహనాలను సీజ్ చెయ్యాడం తో పాటు, కేసు నమోదు చేయవలసిందిగా త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి సూచనలు జారీ చేసినట్లు ఆర్డీవో తెలిపారు. ఇసుక అక్రమ నిలవ ఉంచిన ప్రాంత స్థల యజమానులకు కూడా నోటీసులు జారీ చెయ్యడం జరుగుతుందని ఆర్డీవో కృష్ణ నాయక్ పేర్కొన్నారు. జిల్లా మైన్స్ అధికారి డి ఫణి కుమార్ రెడ్డి, త్రి టౌన్ ఎస్ ఐలు పాల్గొన్నారు.

ఉన్నతమైన శిక్షణకు తొలిడుగు : రాజ్

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నతమైన శిక్షణాకు తొలిడుగు జీజీయూ వేయడం అభినందనీయమని బెంగుళూరులోని ప్రముఖ కరిష్మా కార్పొరేషన్ ఛైర్మన్, సీఈఓ, ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డాక్టర్ రాజ్ మృత్యుం జయప్ప అన్నారు. మండలంలోని గోదావరి గ్లోబల్(జీజీయూ) విశ్వవిద్యాల యంలో నందు జీజీయూ ఛాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు అధ్యక్షత రెండు రోజులు పాటు జరగనున్న జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)మరియు చాట్‌జిపిటి అనువర్తనాలపై జాతీయ స్థాయి కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు విద్యలో ఏఐ విప్లవాత్మక మార్పులను వివరించారు. భవిష్యత్తులో ఏఐ ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత అనుభవాలు, సూచనలు అందడం వీలవుతుందని, ఇది విద్య రంగంలో పెద్ద మార్పుకు నాంది అని చెప్పారు. విశిష్ట అతిథిగా హాజరైన మరో ప్రముఖ సంస్థ కాంటినెంటల్ ఇండియా అధ్యక్షులు, సీఈఓ ప్రశాంత్ దోరస్వామి మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగంలో ఏఐ అన్వయాలు, వినియోగాల గురించి వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఏఐ నేర్చుకోవడం వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.ఏఐ ద్వారా అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు లాభం చేకూరుతుందన్నారు. వర్సిటీ ఛాన్సలర్ కేవీవీ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్దులు నిలదొక్కుకోవడానికి ఇలాంటి సదస్సులు దోహదపడతాయని చెప్పారు. వర్సిటీ ప్రో ఛాన్సలర్ కె.శశికిరణ్ వర్మ మాట్లాడుతూ భారతదేశం లో ఉన్నతమైన శిక్షణా వేదికగా జీజీయూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఏఐ టూల్స్ విద్యార్థుల నేర్చుకోవడంలో కీలకపాత్ర పోషిస్తాయని, జీజీయూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజలో ఉండేందుకు పునాది వేస్తుందని చెప్పారు. జీజీయూ ఉపకులపతి డాక్టర్ యు.చంద్రశేఖర్, సమన్వయకర్తలు డాక్టర్ బి. సుజాత, డాక్టర్ ఆర్ తమిళకోడీ, డాక్టర్ కె. వల్లి మాధవిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ ఎన్.సీ.శశిధర్, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE/ప్రకటన

Before the Hon'ble Andhra Pradesh State Consumer Disputes Redressal Commission,
Civil Supplies and Food Commission Building, Beside Siris Company Compound, M.G.Road, Kanuru, Vijayawda 520007
F.A.No.312/2024 (A.No.312/2024)
(Against the orders passed in L.A.No.10/2018 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission. Rajahmahendravaram)

Between
Yalamanchali Satyavathi **- Appellant**
And
1) Sri Lakshmipriya Estates Pvt. Ltd., Represented by its Managing Director, N.H.Chandramouleeswara Reddy, Plot No.12, Vijaynagar Palace Layout, Peda Waltair, Visakhapatnam - 530 017 **- Respondent No.1**
2) Ganni Veeranjaneyulu **- Respondent No.2**
3) V.V. Balakrishna Rao **- Respondent No.3**
4) Gudiputi Chandramouli **- Respondent No.4**
Aged 63 years, Executive Branch Manager, Sri Lakshmipriya Estates Pvt. Ltd.,Branch Office, D.No. 80-22-5,J.N.Road, Rajahmundry-533 103 **- Respondents**

పైన పేర్కొనబడిన అప్పీలులో ఒకటవ మరియు నాలుగవ రెస్పాండెంట్లు అయిన పైన పేర్కొనబడిన మీ ఇరువురికి Hon'ble APSCDR Commission వారు పంపిన రిజిష్టరు నోటీసు మరియు Hon'ble APSCDR Commission వారి ఆర్డర్ ప్రకారం పంపిన పర్సనల్ నోటీసు మీరు తీసుకోకుండా త్రిప్పి పంపినారు. కావున పైన పేర్కొనబడిన అప్పీలులో మీ ఇరువురు **ది.25-11-2024వ తేదీన ఉదయం 10-30 గంటలకు** Hon'ble APSCDR Commission వారి ముందు హాజరయి మీ అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపగలరు. అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును / పరిష్కరించబడును. (గౌరవ Hon'ble APSCDR Commission కానూరు, విజయవాడ వారి ఉత్తర్వులతో)

Anjaneyulu Gopalam, Advocate,
D.No. 80-30-8/1, I & II Floor, Arepalli Subba Rao Gaari St., 3rd Lane, Jayasree Gardens, A.V.A.Road, Rajahmahendravaram, Pin : 533 103
Mob : 7989646645, 9393794948

PUBLIC NOTICE/ప్రకటన

Before the Hon'ble Andhra Pradesh State Consumer Disputes Redressal Commission,
Civil Supplies and Food Commission Building, Beside Siris Company Compound, M.G.Road, Kanuru, Vijayawda 520007
F.A.No.313/2024 (A.No.313/2024)
(Against the orders passed in L.A.No.11/2018 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission. Rajahmahendravaram)

Between
Gopalam Veeraiah (Died) and three Others **- Appellants**
And
1) Sri Lakshmipriya Estates Pvt. Ltd., Represented by its Managing Director, N.H.Chandramouleeswara Reddy, Plot No.12, Vijaynagar Palace Layout, Peda Waltair, Visakhapatnam - 530 017 **- Respondent No.1**
2) Ganni Veeranjaneyulu **- Respondent No.2**
3) V.V. Balakrishna Rao **- Respondent No.3**
4) Gudiputi Chandramouli **- Respondent No.4**
Aged 63 years, Executive Branch Manager, Sri Lakshmipriya Estates Pvt. Ltd.,Branch Office, D.No. 80-22-5,J.N.Road, Rajahmundry-533 103 **- Respondents**

పైన పేర్కొనబడిన అప్పీలులో ఒకటవ మరియు నాలుగవ రెస్పాండెంట్లు అయిన పైన పేర్కొనబడిన మీ ఇరువురికి Hon'ble APSCDR Commission వారు పంపిన రిజిష్టరు నోటీసు మరియు Hon'ble APSCDR Commission వారి ఆర్డర్ ప్రకారం పంపిన పర్సనల్ నోటీసు మీరు తీసుకోకుండా త్రిప్పి పంపినారు. కావున పైన పేర్కొనబడిన అప్పీలులో మీ ఇరువురు **ది.25-11-2024వ తేదీన ఉదయం 10-30 గంటలకు** Hon'ble APSCDR Commission వారి ముందు హాజరయి మీ అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపగలరు. అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును / పరిష్కరించబడును. (గౌరవ Hon'ble APSCDR Commission కానూరు, విజయవాడ వారి ఉత్తర్వులతో)

K.Venkateswarlu, Advocate,
Flat No. 1409, Aadhya Grande, Opp. Scotspine Inernational School, Navata Transport Road, Kanuru, Vijayawada-7,
Mob : 7989881173

వార్షిక ప్రణాళిక బాధ్యత స్థానిక సంస్థలదే

విశాలాంధ్ర ఏలూరు: 2025-26 వార్షిక సంవత్సరానికి సమగ్రమైన ప్రణాళికల తయారు చేయాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలదేనని, ఎపిఎస్ఐఆర్ డిపిఆర్ జాయింట్ డైరెక్టర్ జి.రమణ తెలిపారు. శుక్రవారం స్థానిక స్థానిక జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఏలూరులో మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ జాయింట్ డైరెక్టర్ జి.రమణ మాట్లాడుతూ గ్రామపంచాయితీలు మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ లు చేపట్టే అభివృద్ధి పనులు అమలు చేయాలంటే 2025-26 వార్షిక సంవత్సరానికి సమర్థవంతంగా సమగ్రమైన ప్రణాళికలు చేసుకోవాలని స్థానిక సంస్థలను ఆయన కోరారు. ప్రజా ప్రణాళికపై క్షేత్రస్థాయిలో మంచి అవగాహన కల్పించ వలసిన బాధ్యత స్థానిక సంస్థల అధికారులు, ప్రజా ప్రతినిధులు పై ఉందని రమణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో జెడ్పి సిఇఒ కె.యస్.యస్.సుబ్బారావు , డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ , డిపిఆర్ సి, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, డిఆర్డిఏ పిడి. ఆర్. విజయరాజు. భీమవరం, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం, డిఎల్ డిఓలు వై.దోసిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

1417.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-ఏలూరు: 2024-25 ఖరీఫ్ పంట కాలమునకు సంబంధించి 250 రైతు సేవా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఏర్పరిచి ఇంతవరకు 3.28 కోట్ల విలువైన 1417.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సమీపంలోను రైస్ మిల్లుకు తరలించినట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహాలున్నా ఫిర్యాదులను నమోదు చేసేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, టోల్ ఫ్రీ 18004256453)నకు కాల్ చేయవచ్చునని తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలపై కఠిన చర్యలు

విశాలాంధ్ర -భీమవరం: మాతా, శిశు మరణాలు నూరు శాతం నిరోధానికి గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టరు చదలవాడ అధ్యక్షతన మాతృ మరణాలు, శిశు మరణాలు, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు, సంతాన సాఫల్య కేంద్రాలుపై జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో కొత్తగా 4 మంది అల్ట్రా స్కానింగు సెంటర్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా, భీమవరం, పాలకొల్లు, తణుకు, నరసాపురం స్కానింగు సెంటర్లను ఆమోదించడం జరిగిందన్నారు. స్కానింగు సెంటర్లు నవరణలు కోసం ఆకివీడు నుండి రెండు, భీమవరం నుండి 2, నరసాపురం నుండి 2 మొత్తం ఆరు సెంటర్లును ఈరోజు జరిగిన సమావేశంలో ఆమోదించారు. సంతాన సాఫల్య కేంద్రంకు నరసాపురం నుండి వచ్చిన ఒక్క దరఖాస్తును ఆమోదించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగు సెంటర్లను క్రమం తప్పకుండా పూర్తిస్థాయిలో తనిఖీ చేసి కంప్యూటరు డేటా, దస్త్రాల పూర్తి నివేదికలను అందజేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, ఇటువంటి సంఘ టనలు ప్రోత్సహించినా, పరీక్షలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవు అన్నారు.. సమాజంలో ఆడ,మగ అంత రాలు తొలిగించేందుకు సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలలో క్షేత్రస్థాయిలో పర్యటించి విస్తృత అవగాహన పెంచేలా నిరంతరం కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ డాకర్ పి.సూర్యనారాయణ, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యాధికారులు, ఐఆర్సియస్ చైర్మన్ డా. ఎ.ఎస్.వి.ఎస్ ఐద్రి రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాగరికతకు కోస్తా తీరం నెలవు : మంత్రి కందుల

విశాలాంధ్ర - రాజానగరం : భారతదేశంలోనే నాగరికతకు కోస్తా తీరం నెలవుగా నిలుస్తుందని ఏపీ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నన్నయ వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) సంయుక్త ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలంలోని అధికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణం లో గత రెండు రోజులుగా జరిగిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం సదస్సు' శుక్రవారంతో వైభవంగా ముగిసాయి. ముగింపు సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ తో పాటు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, నన్నయ వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కాప్స్ అధికారులు డాక్టర్ కర్రి రామారెడ్డి, సి.హెచ్.విజయా నంద ఆదిత్య,కన్వీనర్లు ఆచార్య కె.శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి జ్యోతిప్రజ్వలన చేసి, నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ ఆదికవి నన్నయ, టంగుటూరి ప్రకాశం పంతులు, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయులు నడయాడిన రాజమహేంద్రవరంలో ఇటువంటి సదస్సు నిర్వహించడం సంస్కృతి వైభవాన్ని పెంచేందుకు నాంధీ పలుకుతుందన్నారు. ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో కళారూపాలు ఉన్నాయని వాటిని సినిమా వైపు మాత్రమే కాకుండా స్వీయ అభిలాషతో స్వీకరించి ఆధరించాలని కోరారు. తెలుగు వారికి మాత్రమే ఉన్న గొప్ప సాహిత్య రూపం పద్య నాటకం, పౌరాణిక నాటకాలన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలో నిర్వహించిన నంది నాటకోత్సవాలలో పద్య నాటకాలకు ఎంతో ఆధరణ కనపడిందన్నారు. తెలుగు భాషా చాలా ప్రాచీనమైన భాషా అని, దానికి లిఖిత పూర్వక ఆధారాలు భద్రపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలన్నారు. నన్నయ వర్సిటీ అభివృద్ధి చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలకు రాజమహేంద్రి పుట్టినిల్లని చెప్పారు. వర్సిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థులు ప్రదర్శించిన వేదంలా ఘోషించే గోదావరి నృత్య ప్రదర్శన మన సంస్కృతికి నిదర్శనం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సి. హెచ్. విజయానంద ఆదిత్య, కర్రి రామారెడ్డి , ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి తరపున రూ:2 లక్షల మంజూరు చేసి సదస్సును విజయవంతం చేయడంలో మంత్రి కందుల దుర్గేష్ ఎంతో సహకరించారని తెలిపారు. అదేవిధంగా కాప్స్ రూపుదించిన "ఆంధ్రప్రదేశ్ దిగ్దర్శనం" పుస్తకాన్ని, వీసీ శ్రీనివాసరావు రూపొందించిన "జియలాజికల్ మ్యాప్"ను, ఆంధ్ర శక్తి వారి "ఈట్ టూ ఫీడ్" పుస్తకాలను మంత్రి ఆవిష్కరిం చారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

11న భవన నిర్మాణ కార్మికుల ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 11న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక వీరకమల్ థియేటర్ వద్ద శుక్రవారం సాయంత్రం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సూరిబాబు ఆధ్వర్యంలోకరపత్రం ఆవిష్కరణ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ బిల్డింగ్ కన్స్ట్రక్షన్కు ప్రధానమైన ప్రకృతిలో సహజంగా దొరికే ముడి సరుకున ఇసుక అని, ఈ ఇసుక పూర్తిస్థాయిలో గత ఐదు మాసాలుగా అందుబాటులో లేదని, ఇసుక లేని కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పూర్తిగా ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని, నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో భవన నిర్మాణ కార్మికులు సతమతమవుతున్నారన్నారు. మరోపక్క ప్రభుత్వం ఇసుకపై నూతన పాలసీ విధానం తీసుకొచ్చిన ఆ విధానం అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారన్నారు. ఇసుకపై అధికారుల పర్యవేక్షణ కరువైందని, అధికార పార్టీకి చెందిన వారే ఇసుకను అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇసుక నిల్వ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే ఇసుక సరఫరా చేయాలని, ఇసుక పై అన్ని రాయితీలు ఎత్తివేయాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును యధావిధిగా పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు

చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మంజూరు చేస్తున్న పథకాలన్నీ ఆంధ్ర రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు వర్తింప చేయాలన్నారు. కన్స్ట్రక్షన్లో బిల్డింగ్ ప్లాన్లో వసూలు చేస్తున్న 1 శాతం సెస్సు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. ఇసుక మాఫియాని అరికట్టి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలుకు పోరాడాలని, రండి, కదలి రండి, మన సంక్షేమ బోర్డు నిధులు మనవి, మన నిధులు మనకే ఖర్చు చేయాలని పోరాడుదాం, నవంబర్ 11న సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే భవన నిర్మాణ కార్మికుల ధర్నాకు తాపీ మేస్త్రీలు, కూలీలు, కార్పెంటర్లు, టైల్స్, గ్రానైట్, ఎలక్ట్రీషన్లు, తదితర రంగాల కార్మికులు పనులు ఒక్క రోజు సెలవు ప్రకటించి పనులు పక్కన పెట్టి చలో కాకినాడ తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లాగా పిలుపునిస్తున్నామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుబ్రమణ్యం, వెంకటరమణ, గోపి, లోవరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసిన ఉమ్మిడి వెంకట్రావు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని కార్యక్రమా నికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను బిజెపి జిల్లా అధ్యక్షులు

చిలుకూరి రామ్ కుమార్, మరియు బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తెలియజేశారు.

భూ రీ సర్వే సదస్సుకు 37 అర్జీలు

విశాలాంధ్ర - కరప : కరప మండలం నడకుదురు గ్రామంలో భూ రీసర్వే సదస్సులలో 37 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఎన్ సత్యనా రాయణ పేర్కొన్నారు. భూ సర్వేలో వచ్చిన ప్రతి అర్జీని తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. గ్రామ సర్పంచ్ దేగల లలితకుమారి, తహసీల్దారు ఎన్ సత్యనారాయణ. సర్వేయర్, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మంత్రి వాసంశెట్టిసుభాష్‌కు సత్కారం

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం పల్లిపాలెం సెంటర్లో ఉన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ ఇంటిదగ్గరకు శు క్రవారం రాష్ట్ర మంత్రి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేశారు. ఆయనకు చెల్లి అశోక్ దంపతులు చెల్లి శాంతి అశోక్ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సత్కారం చేశారు. ఈ సందర్భంగా చెల్లి అశోక్ మాట్లాడుతూ సమర్థుడైన యువ నాయకుడు సుభాష్‌కు కార్మిక శాఖ మంత్రి పదవి ఇచ్చి టీడీపీ గౌరవించిందని, ప్రజా సేవ చేయాలనే ఉన్నత ఆశయాలు లక్ష్యాలు కలిగిన మంత్రి సుభాష్ రాష్ట్రంలో కార్మికుల సమస్యలపై న్యాయం చేస్తారని ఆయన అన్నారు. పటిష్ఠమైన యువనాయకత్వంతో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అందరూ కలిసికట్టుగా ప్రజాసేవకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుత్తుల సాయి సుభాష్‌కి శాలువ కప్పి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉప్పూడి సర్పంచ్ రంబాల రమేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, కాశి లాజర్‌పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామ సచివాలయం ఏఎన్ఎంలు దీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు విధుల్లోని పనిభారం తగ్గించాలని ఎంపీడీఓ ఏ రాజును కోరారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు అందరూ శుక్రవారం ఎంపీడీఓ రాజును మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలోని విధులతో పాటు ఏకకాలంలో గ్రామ సచివాలయంలో విధులను కూడా నిర్వహించాలని అధికారుల నుంచి ఒత్తిడి ఎదురవుతుందన్నారు. ఇరు శాఖల పనులను ఒకేసారి ఎంత వరకూ చేయగలమంటూ వారు ప్రశ్నించారు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఏఎన్ఎంలు కేవలం వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించే పనులకే పరిమితం చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు నిర్వర్తించే బాధ్యతలను ప్రభుత్వం జీఓ రూపంలో విడుదల చేసిన విషయాన్ని ఎంపీడీఓ రాజుకు ఈసందర్భంగా వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు వెలువరించే వరకూ గ్రామ సచివాలయాల్లోని హౌసింగ్ సర్వేను ఖాళీ సమయాల్లో చేయాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు డి మంగాదేవి, ఎంఎం శారద, ఎస్ రాణి ప్రియదర్శిని, ఎస్‌కె నాగూర్‌బీబీ, ఎస్ సంధ్యారాణి, సీహెచ్ ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.